228) బౌళిరామక్రియ

ప॥ వసుధ జూడ బిన్నవానివలె నున్నవాడు। వెస నన్నివిద్యలాను వెలసె విట్టలుడు॥

చ॥ పరగ నేడునూటడెబ్బదియేడుగురిచేత। నిరవై పాడించుకొన్నాఁ డీవిట్టలుడు।
సరస నైదులక్షలిండ్ల జవ్వనపు గొల్లెతల। మరిగించుకొన్నవాడు మఱి యీవిట్టలుడు॥

చ॥ బత్తితోడ తనమీదపాటలు పాడితేను। యిత్తలమోమై తిరిగె నీవిట్టలుడు।
హత్తి తన్నొల్లకపోగా నందరి మేడ దేవళ్ళ। యెత్తి పాదాలందు జూపె నితడే విట్టలుడు॥

చ॥ గట్టిగా బుండరీకుడు కడువేడుక బెట్టిన। యిట్టికపీటపై నున్నాఁ డీవిట్టలుడు।
అట్టి తానే శ్రీవేంకటాద్రి బాండురంగమున। యెట్టు గొల్చినా వరము లిచ్చీ విట్టలుడు॥